సూర్య
www.suryaa.com
16వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 19 మార్చి 2023 : పేజీలు 9

# జలమండలికి వరల్డ్ వాటర్ అవార్డు

• వంద శాతం మురుగు శుద్ధి దిశగా హైదరాబాద్
• ప్రశంసించిన కేంద్ర జల్ శక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్

మిగతా 2లో




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి)
జలమండలిని మరో అవార్డు వరించింది. వాటర్ డైజెస్ట్ అనే ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజైన్ 2022-2023 సంవత్సరానికి 65 కేటగిరీల్లో నిర్వహించిన వరల్డ్ వాటర్ అవార్డ్స లో జలమండలికి గవర్నమెంట్ కేటగిరీలో ఉత్తమ ఎస్టీపీ అవార్డు లభించింది.



## నేర రహిత సమాజం కోసం
# పోలీసులు కృషి

• రాచకొండ కమిషనరేట్ జాయింట్ కమిషనర్ వి సత్యనారయణ • పాత నేరస్థులకు మార్పు కోసం ముందడుగు అవగహనా సదస్సు • కుటుంబసభ్యులతో పాల్గొన్న సుమారు 300 మంది నేరచరిత గలవారు





జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌: నేర రహిత సమాజం కోసం పోలీసులు కృషి చేస్తున్నారని రాచకొండ కమిషనరేట్ జాయింట్ కమిషనర్ వి సత్యనారయణ అన్నారు. రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో మార్పు కోసం ముందడుగు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాచకొండ కమిషనరేట్ సీపీ డీసీ చౌహన్ ఆదేశాల మేరకు మార్పు కోసం ముందడుగు అనే నినాదంతో రాచకొండ క్రైం, సీసీఎస్ మల్కాజ్‌గిరి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి దమ్మాయిగుడ మున్సిపల్‌లోని సాయి భవాని ఫంక్షన్ హలులో నేరస్థులకు అవగహనా సదస్సు నిర్వహించారు. సుమారు 300 మంది నేరచరిత గలవారు తమ కుటుంబసభ్యులతో కలిసి హజరైనారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హజరైన జాయింట్ సీపీ వి సత్యనారయణ, వక్తలు ఆకెళ్ల రాఘవేందర్, బండి గణేష్,స్పెషల్ ఆపరేషన్స్ డిసిపి ఆర్ గిరిధర్, క్రైం డిసిపి మధుకర్‌లు మాట్లాడుతూ... దేశానికే తెలంగాణ పోలీస్ వ్యవస్థ ఆదర్శంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాచకొండ కమిషనరేట్ ముందడుగులో ఉందని తెలిపారు. నేరములు వీడి సమ సమాజలో నవజీవనాన్ని గడుపుతూ హుందాగా జీవించాలన్నారు. ప్రతి ఒక్కరూ చెడు వ్యసనాలకు లోను కాకుడదని, జీవనోపాధులు మెరుగు

మిగతా 2లో

# మహానగరానికి ఆదర్శంగా కూకట్‌పల్లి పార్కులు



**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ లో మరి ఎక్కడ లేని విధంగా కూకట్ పల్లి నియోజకవర్గం లో పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కే పి హెచ్ బీ డివిజన్ పరిధిలోని పలు పార్కుల అభి వృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కు అభివృద్ధికి సహకరిస్తున్న

మిగతా 2లో

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్కూల్‌లో చదువుతున్న పిల్లలకు సిమెంట్ కుర్చీలను అందజేసిన ఎస్. ముజీబ్‌హుస్సేనీ



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీ,ఆయన సతీమణి సీమా ముజీబ్‌ల చేతులమీదుగా శనివారం దోమలగూడలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్కూల్‌లో చదువుతున్న పిల్లలకోసం ఐదు సిమెంట్ కుర్చీలను స్కూల్ సెక్రెటరి వరలక్ష్మికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలకోసం మైదానంలో కూర్చొడానికి కష్టంగా ఉండని,పాఠశాల ప్రిన్సిపాల్ తెలపడంతో,తక్షణమే,విద్యార్థులకోసం ఐదు సిమెంట్ కుర్చీలను అందజేయడం జరిగిందని వారు చెప్పారు. దేవుడు తమకు ఇచ్చిన అవకాశాన్ని తీర్చడంలో సహకరించినందుకు కృతజ్ఞతలు తెలయజేస్తున్నట్లు, పిల్లలు భవిష్యత్తులో అన్ని రంగంలో ముందుండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్.రాజ్‌కుమార్,వైదిక్,బి.శంకర్,ముఖీమ్ ఖురేషి,మహ్మద్ ముస్తఫా, మహ్మద్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## బేగంబజార్‌లోని మచ్చీ మార్కెట్‌లో పునర్ నిర్మించిన దుర్గా మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్మద సింగ్

అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃబేగంబజార్‌లోని మచ్చీ మార్కెట్‌లో గతంలోఉన్న అతి పురాతనమైన శ్రీదుర్గామాత మందిరంను అప్పట్లో అధునీక చేపల మార్కెట్ నిర్మాణం పనులు చేపట్టేటపుడు మూసివేసిన ఆలయాన్ని శ్రీదుర్గా మాత దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో తిరిగి ఆలయ విగ్రహంను పునర్ నిర్మించారు. ఈ సందర్భంగా శనివారం శ్రీదుర్గామాత దేవాలయంలో నగర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు,ప్రముఖ సంఘ సేవకురాలు నర్మద సింగ్ ప్రత్యేకంగా శ్రీదుర్గామాత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను నర్మద సింగ్ ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జల్ క్షత్రీయ సమాజ్,ఫిష్ మర్చంట్ అసోసియేషన్,గంగపుత్ర సమాజ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పర్వత్ సింగ్, ఉపాధ్యక్షులు నారాయణ్ సింగ్, కార్యదర్శిప్రకాష్



సింగ్,జాయింట్ సెక్రెటరి సుధీర్ సింగ్, కోశాధికారి రాజ్‌కుమార్ సింగ్,నాబత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బజ్‌రంగ్ సింగ్,

## జలమండలి ఎం.డి. దాన కిశోర్‌కు వినతిపత్రం అందజేసిన నవ భారత సంఘం ప్రతినిధి బృందం



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃఈనెల 14వ తేదిన మీరాలం వాటర్ ఫిల్టర్‌లో చోటుచేసుకున ప్రమాదంలో జియాగూడ ఇమాంపురాకు చెందిన జల మండలి ఉద్యోగి ఏ. బాబూరావు మృతి చెందడంతో, అతని కుటుంబానికి తక్షణమే రూ.50లక్షల ఏక్స్‌గ్రేషియాను అందించి, ఆర్థికంగా ఆదుకోచాలని నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ,స్పెషల్ ఇన్విటీ డి. సంతోష్‌కుమార్,ప్రధాన కార్యదర్శి జస్వంత్‌కుమార్, కోశాధికారి ఏం. మహేష్‌బాబు, ఏం. నరేష్,డా. ఏ. సుదర్శన్, బి.జె.పి. నేత రమేష్ చౌగల్లేలుకల్సి ప్రత్యేకంగా జల మండలి ఏం.డి. దాన కిశోర్‌నుకల్సి వినతిపత్రం అందజేశారు. మృతుడు బాబూరావు కుటుంబీకులకు వెంటనే కారుణ్య నియామకంకింద తగిన ఉద్యోగం కల్పించాలని,రిజర్వాయర్లు, సరస్సులు,ఫిల్టర్ బెడ్‌లు,మురునీటి పారుదల,విద్యుత్ పంపు గదుల వద్ద విధులకు హాజరయ్యే సంబంధిత ఉద్యోగులందరికి అన్ని భద్రతా పరికరాలను అందజేయాలని, జల మండలి కార్యాలయంలో ప్రాణాంతక సంఘటనలు చోటుచేసుకోకుండా బోర్డు గట్టీ చర్యలు తీసుకుని,పూర్తిస్థాయిలో పరికరాలను అందుబాటులో ఉంచాలని వారు కోరారు.

## హెూళి సమ్మేళన్ స్వాగత్ సమారోహ్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన చైర్మన్ లాల్‌చంద్ చౌదరి

అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃచుడిబజార్‌లోని రవిదాస్ సమాజ్ భవనంలో ఆదివారం ఉదయం 11.00 గంటలకు శ్రీసూర్యవంశీ గురు రవిదాస్ సమాజ్ (మోచీ)ఆధ్వర్యంలో నిర్వహించే హోళి సమ్మేళన్ సామారోహ్ కార్యక్రమాన్ని పెద్ద ఏత్తున నిర్వహిస్తున్నట్లు చైర్మన్ భోజోరాజ్ చౌదరి,లాల్ చంద్ చౌదరీలు తెలిపారు. శనివారం చుడిబజార్‌లోని రవిదాస్ సమాజ్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ స్వాగత్ సమారోహ్ కార్యక్రమానికి కార్పొరేటర్లు జి. శంకర్ యాదవ్, లాల్ సింగ్,శశికళ కృష్ణ, బి.ఆర్.ఎస్. నేత ఆశీష్‌కుమార్ తదితరులు పాల్గొంటున్నట్లు, ఈ కార్యక్రమం విజయవంతానికి స్థానిక పోలీసులు పూర్తిగా సహకారం అందించాలని,పోలీసు ఉన్నతాధికారులకుకూడ విన్నవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సమాజం అధ్యక్షులు పృధ్వీరాజ్ దేవాని, ఉపాధ్యక్షులు జగదీష్ రవి, సోమనాథ్ రవి, జనరల్ సెక్రెటరి చందన్‌లాల్,జాయింట్ సెక్రెటరి



ప్రీతమ్,పరదేశి,కోశాధికారి పి.ఎల్.రవికాంత్,సంజయ్ కురేల్,అరవింద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నేర రహిత సమాజం కోసం పోలీసులు కృషి

**మొదటి పేజి తరువాయి :** పరుచుకోవాలని సూచించారు. దొంగతనాలకు పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని పాత నేరస్థులకు సూచించారు. ఎలాంటి నేరాలు, ఘోరాలకు పాల్పడకుండా సమాజంలో గౌరవంగా ఉండే విదంగా నడుచుకోవాలన్నారు. నేరస్తులు మార్పు చెంది సమాజంలో గౌరవంగా బతికే విధంగా నడుచుకోవాలని వెల్లడించారు. కుటుంబ సభ్యులు గౌరవ ంతో బతకాలంటే దొంగతనాలను, దొపిడిలను మానివేయాలన్నారు. మార్పు మన కోసమే మంచిదని ప్రతి ఒక్కరు కష్టపడి పని చేసుకుని కుటంబాన్ని పోషించుకోవాలని చెప్పారు. తమ బిడ్డలు సమాజంలో తల ఎత్తుకుని తిరిగేల చేయాల్సిన బాధ్యత మీపైనే ఉందని గ్రహించాలన్నారు. నేరాలను నియంత్రించడంలో త్వరితగతిన చేందించడంలో సీసీ కెమరాలు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మార్పు కోసం ముందడుగు అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. మార్పు కోసం పెద్ద సంఖ్యలో హజరైన నేరచరిత గల వారిని అభినందించారు. పాత నేరస్థుల పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణి చేశారు. అనంతరం అన్నదానం నిర్వహి ంచారు. ఈకార్యక్రమంలో క్రైం అడిషనల్ డిసిపి ఎ లక్ష్మి, సీసీఎస్ సీఐ సైదులు, నవీన్‌రెడ్డి, జవహర్ నగర్ సీఐ



కె సీతారాం, ఎస్ఓటీ సీఐ రాములు, ఎస్సైలు అంజయ్య, నర్సింహులు, కౌశిక్, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# జలమండలికి వరల్డ్ వాటర్ అవార్డు

**మొదటి పేజి తరువాయి :** ఈ అవార్డును జలమండలి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు ప్రధాన కార్యాలయంలోని మేనేజింగ్ డైరెక్టర్ ఛాంబర్ లో ఎండీ దానకిశోర్ కు శనివారం అందజేశారు. ఈ అవార్డు రావడంపై ఎండీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎండీ దానకిశోర్ మాట్లాడుతూ.. నగరంలో అందరికీ తాగు నీరు అందించడంతో పాటు.. ఉత్పన్నమయ్యే మురుగును శుద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందుకోసం సీఎం కేసీఆర్, పురపాలక మంత్రి కేటీఆర్ ల ప్రోత్సాహం ఎంతో ఉందని పేర్కొన్నారు.

**కొనియాడిన కేంద్ర మంత్రి :**

కాగా శుక్రవారం రోజు దిల్లీ లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో కేంద్ర జల్ శక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ జలమండలి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబుకు అవార్డును బహూకరించడంతో పాటు ప్రశంసా ప్రతాన్నిఅందించారు. అవార్డుల ప్రదానోత్సవరంలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ.. దేశంలోనే వంద శాతం మురుగు నీటిని శుద్ధి చేస్తున్న నగరంగా హైదరాబాద్ పయనిస్తోందని కొనియాడారు. నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరిడిపై ఉందని, నీటిని వృాఎథా చేస్తే సకల ప్రాణులకు నష్టం కలిగించిన వారమవుతామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇజ్రయెల్ ఇండియా రాయబారి నోర్ గిలోన్ మాట్లాడుతూ.. ఇజ్రాయిల్ దేశంలో 95 శాతం మంది ప్రజలు నీటిని పొదుపుగా వాడతారన్నారు. రాబోయే రోజుల్లో నీటి సంక్షోభం రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పొదుపు సూత్రాన్ని పాటించాల్సిన అవసరం ఉందన్నారు. యునెస్కో, కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో.. వాటర్ డైజెస్ట్ మ్యాగజైన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో నీటి నిర్వహణకు సంబంధించిన పలు ప్రభుత్వ శాఖలు, కార్పొరేట్ సంస్థలు పాల్గొన్నాయి. ప్రభుత్వ విభాగంలో హైదరాబాద్ వాటర్ బోర్డుకు ఈ అవార్డు లభించింది.

**ఖ్యాతికెక్కనున్న హైదరాబాద్ నగర ప్రతిష్ఠ:** భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగా వంద శాతం మురుగు నీటి శుద్ధికోసం రూ.3866 కోట్ల వ్యయంతో హైదరాబాద్ నగరంలో 62 ఎస్టీపీలను సివరేజ్ మాస్టర్ ప్లాన్ కింద తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది. హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం 1650 మిలియన్ లీటర్ల మురుగు నీరు రోజూ ఉత్పత్తి అవుతుండగా, ఇందులో 772 మిలియన్ గ్యాలన్ల మురుగు నీటిని 25 ఎస్టీపీల ద్వారా శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేస్తున్నారు. భూగర్భ జలాలు కలుషితం కాకుండా మూసీ లోకి వదులుతున్నారు. ఇంకా 878 ఎంఎల్డీల మురుగు జలాలు శుద్ధి చేయాల్సి ఉంది. దీనికోసం ప్రభుత్వం మొదటి దశలో కొత్తగా 31 ఎస్టీపీల నిర్మాణాన్ని 2022 లో చేపట్టింది. ప్రస్తుతం వీటి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కొద్ది నెలల్లో పనులు పూర్తవుతాయి. తద్వారా జీహెచ్ఎంసీ పరిధిలో ఉత్పన్నమయ్యే మురుగు నీటిని వంద శాతం శుద్ధి చేయవచ్చు. ఫలితంగా దేశంలోనే హైదరాబాద్ వంద శాతం మురుగు నీటిని శుద్ధి చేసిన నగరంగా ఖ్యాతికెక్కనుంది.

**ప్రసిద్ధి చెందిన అంబర్ పేట్ ఎస్టీపీ:** మురుగునీటి శుద్ధి కేంద్రాల్లో ఆసియాలోనే అతి పెద్ద ప్లాంట్ గా అంబర్ పేట్ ఎస్టీపి ప్రసిద్ధి చెందింది. కూకట్ పల్లి నాలా నుంచి ప్రారంభమయే మురుగు నీరు.. నగరంలోని వివిధ ప్రాంతాల్లోని ఎన్నో నాలలను కలుపుకుంటూ అంబర్ పేట్ వద్దకు చేరుకుంటుంది. ఇక్కడ నిర్మించిన ప్లాంట్ ద్వారా నిత్యం 339 మిలియన్ గ్యాలన్ల మురుగు నీటిని శుద్ధి చేసి మూసీలోకి వదులుతున్నారు.

**శుద్ధి చేసిన నీటిని ఇతర అవసరాలకు వినియోగం:** సర్క్యులర్ ఎకానమీ అనే పద్ధతి ద్వారా ఇక్కడ శుద్ధి చేసిన మురుగు నీటిని మొక్కల పెంపకానికి, ప్రభుత్వ రంగంలో నిర్మాణాలకు వాడుతుంటారు. పలు సాఫ్ట్ వేర్ కంపనీలు తమ కార్యాలయ ప్రాంగణాల్లో మొక్కల పెంపకానికి, మిగతా అవసరాలకు ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని వాడుతున్నారు. నీటిలో మిగిలిపోయిన గట్టి పదార్థాలను బయోగ్యాస్ ఉత్పత్తికి వాడుతున్నారు.

ఈ కార్యక్రమంలో జలమండలి పీఆర్ బృాఎందం, సీజీఎంలు ప్రసన్న కుమార్, వినోద్ భార్గవ, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్ పాల్గొన్నారు.

# మహానగరానికి ఆదర్శంగా కూకట్‌పల్లి పార్కులు

**మొదటి పేజి తరువాయి :**

ముఖ్యమంత్రి కేసీఆర్ కు, మంత్రి కేటీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కూకట్పల్లి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృాఎషి చేస్తా అన్నారు. రమ్య గ్రౌండ్ సమీపంలోని పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి, అనంతరం మూడవ ఫేజ్ లోని పార్కును, రంగదామును చెరువు సమీపంలోని సుందరీకరణ పనులను ఆయన పరిశీలించారు. సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు, పగడాల శిరీష బాబు రావు, డివిజన్ అధ్యక్షుడు కృాఎష్ణారెడ్డి, ప్రభాకర్ గౌడ్ సీనియర్ నాయకులు సాయిబాబా చౌదరి, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, శ్యామలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలి

### శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తైరో కేర్ డయాగ్నొస్టిక్ సెంటర్ ను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరంగా ఉందని, ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని కౌన్సిలర్ శంభీపుర్ క్రిష్ణ పేర్కొన్నారు. శానివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన తైరో కేర్ డయాగ్నొస్టిక్ సెంటర్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఅర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపుర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శంభీపుర్ క్రిష్ణ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, నాయకులు ఎంబరి ఆంజనేయులు, శామీర్ పేట హనుమంత్ రావు, మాజీ వార్డు సభ్యులు విజయ్, బాల క్రిష్ణ, నిర్వాహకులు సాయి చరణ్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీలోని బౌరంపేట్ గ్రామస్తులు, మాజీ సింగల్ విండో ఛైర్మన్ (లేట్)పోలీసు సుదర్శన్ రెడ్డి శ్రీమతి ఉషారాణి కుమారుడి వివాహ వేడుక శనివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఫ్రీ మెడికల్ క్యాంపును ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బులాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల 130 డివిజన్లో ఉన్న కోపాల్ ఫార్మా కంపెనీలో గురువారం జరిగిన కెమికల్ కంటైనర్ల పేలుడువల్ల సంభవించిన కాలుష్యంతో అక్కడి నివాసితులు ఆరోగ్యసమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిసి శనివారం మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి భద్రారెడ్డి సహకారంతో మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంలో అయన మాట్లాడుతూ కాలుష్యానికి గురయ్యే పరిసర ప్రాంతాలు అయిన మోడీ కాలనీ, అపురూప కాలనీ, ఎస్.ఆర్ నాయక్ నగర్ ప్రాంతంలలో ఉన్న నివాసితులకు ఎటువంటి అనారోగ్యానికి గురికాకుండా మల్లరెడ్డి హాస్పటల్లో ఉచితంగా చికిత్స చేయించుకోవచ్చని తెలిపారు. సరైన నియమాలు పాటించని కోపల్లి ఫార్మా కంపెనీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మల్లారెడ్డి హాస్పిటల్ డాక్టర్ లు, సిబ్బంది, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : డివిజన్ లో నెలకొన్న సమస్యలను దశలవారీగా శాశ్వతంగా పరిష్కరిస్తూ, ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనకు కృాఎషి చేస్తున్నట్టు కౌన్సిలర్ శంభీపుర్ క్రిష్ణ పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ దుందిగల్ 4వ వార్డులో సి.సి. రోడ్డు నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఅర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపుర్ క్రిష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ధ్యేయమని తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు సూచించారు. అనంతరం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పాండమిక్లను ముందస్తుగా గుర్తించేందుకు ప్రపంచవ్యాప్త నిఘా అవసరం

**- డాక్టర్ రోజర్ గ్లాస్**



జూబ్లీహిల్స్, (మేజర్ న్యూస్), 2023: సీఐఐ సదరన్ రీజియన్ 2022-23 సంవత్సరానికి తన వార్షిక ప్రాంతీయ సమావేశాన్ని దక్షిణ భారతదేశం 100 అనే అంశంపై గోయింగ్ బియాండ్ బౌండరీస్ థీమ్తో హైదరాబాద్లో సమావేశాన్ని నిర్వహించింది. 2047లో ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని సృాఎష్టించడం భారతదేశం యొక్క పాత్ర అనే అంశంపై సెషన్ సందర్భంగా కనికరం, సేవ ద్వారా మానవ ఆరోగ్యాన్ని మెరుగుపరచా ల్సిన అవసరం ఉందని అమెరికాలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ఫోగార్టీ ఇంటర్నేషనల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రోజర్ గ్లాస్ అన్నారు. ప్రైమరీ హెల్త్కేర్ను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని, భారీ సానుకూల ప్రభావాన్ని సృాఎష్టించగల ఆరోగ్య సంరక్షణ పరిధిని పెంచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో అధిక పరిమాణంలో నాణ్యమైన వ్యాక్సిన్లను ఎలా ఉత్పత్తి చేయవచ్చో భారతదేశం ప్రపంచానికి ఒక మార్గాన్ని చూపింది. అభివృాఎద్ధి చెందుతున్న ప్రపంచంలో ఖర్చు పెద్ద భేదాన్ని కలిగిస్తుంది. నాణ్యమైన సంరక్షణను పొందడం అనేది భారతదేశం నుండి ప్రపంచం నేర్చుకోగల ఒక విషయం. కొత్త టెక్నాలజీలు ఆరోగ్య సంరక్షణ రంగాన్ని నడిపించబోతున్నాయి. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ళలో ఒకటి సంరక్షణ, మందులను పొందడం మాత్రమే కాదు, రోగి సకాలంలో ఔషధాన్ని ఎలా తీసుకుంటారని నిర్ధారించుకోవాలి. సైన్స్ మరియు టెలిమెడిసిన్ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను మెరుగుపర చడంలో మాకు సహాయపడతాయి. మొబిలిటీ ఇన్నోవేషన్లో పెట్టుబడి 2047 నాటికి హెల్త్కేర్ సెక్టార్లో అతిపెద్ద డ్రైవర్లుగా ఎం మారబోతున్నాయి. మహమ్మారి మనకు నేర్పిన పాఠాలలో ఒకటి ప్రపంచ నిఘా అవసరం. మేము 07 రోజుల్లోవు తదుపరి మహమ్మారిని గుర్తించగలగాలి, 100 రోజుల్లో వ్యాక్సిన్ను అభివృాఎద్ధి చేయగలగాలి. పాండమిక్స్లో మనం వెళ్ళేటప్పుడు నేర్చుకుంటామన్నారు. ఒంటరిగా ఉంచడం, దూరం చేయడం, ముసుగు వేయడం వంటి పద్ధతులనే ఉపయోగిస్తాము.

## క్లోవ్ డెంటల్ 12వ వార్షికోత్సవంతో పాటు ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం




హైదరాబాద్, మేజర్న్యూస్: క్లోవ్ డెంటల్ తన 12వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ నోటి ఆరోగ్యంపై తన నిబద్ధతను చాటి చెప్తోంది. నోటి ఆరోగ్యం అనేది ప్రతీ ఒక్కరికి ఎంతో ఆవశ్యకం. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా, 3.5 బిలియన్ల మంది ప్రజలు నోటికి సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్నారు. దంత క్షయం, చిగుళ్ల వ్యాధులు లేదా దంతాలను కోల్పోవడం వంటి సమస్యలను 4 వ్యక్తుల్లో 3 వ్యక్తులు ఎదుర్కుంటున్నారు. దీనికి ప్రధాన కారణం. అధిక చక్కెర ఉన్న ఆహారం, శీతల పానీయాలు, ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాల్లో ఉండడం, అన్నింటికి మించి నోటి ఆరోగ్య సంరక్షణపై అవగాహన లేమి వంటివి కారణాలు. (ప్రపంచ ఆరోగ్య సంస్థ నోటి ఆరోగ్య రిపోర్ట్ 2022 ప్రకారం)ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఎన్నో చేదు నిజాలు బయటపడుతున్నాయి. ఇవాళ, నోటి సంబంధ వ్యాధులు ప్రపంచ వ్యాప్తంగా నిరంతరం పెరుగుతున్నాయని, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో నోటి పరిశుభ్రతకు తగినంత ప్రాధాన్యత ఇవ్వడం లేదనే విషయాన్ని మనం ఇక్కడ గుర్తుంచుకోవాలి. అంతేకాకుండా, శాస్త్రీయ వైద్య విధానాలు కూడ నోటి ఆరోగ్యం మరియు సాధారణ ఆరోగ్యం మధ్య కొత్త సంబంధాలను నిరంతరం వెలుగులోకి తెస్తోంది. ఇది ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు ఆందోళన కలిగించే విషయం. ఇవాల్టి రోజున, పేలవమైన నోటి ఆరోగ్యం యొక్క పర్యవసానాలపై దృష్టి సారించే 'నేషనల్ ఓరల్ హెల్త్ పాలసీ'ని ఖరారు చేయడానికి, వ అమలు చేయడానికి ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు, ఇతర డెంటల్ అసోసియేషన్ల దృష్టిని ఆకర్షించడం చాలా అత్యవసరం. ఇందుకు సంబంధించి అన్ని స్థాయిలలో సరసమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి ప్రణాళిక చాలా అవసరం. భారతదేశంలో డెంటల్ క్లినిక్ల అతిపెద్ద నెట్వర్క్ క్లోవ్ డెంటల్ 2011లో ప్రారంభమైంది. అప్పటినుంచి ప్రజలకు నోటి ఆరోగ్యాన్ని అందించేందుకు కట్టుబడి నిబద్ధతతో పనిచేస్తుంది. దేశంలోని 26 నగరాల్లో, 350 కంటే ఎక్కువ క్లినిక్లతో గత 12 ఏళ్లుగా 1.5 మిలియన్లకు పైగా చికిత్సలను నిర్వహించింది క్లోవ్ డెంటల్. ప్రతి క్లినిక్లో స్టెరిలైజేషన్, రేడియేషన్ నియంత్రణ, స్పోర్ టెస్టింగ్పై నాణ్యమైన తనిఖీలతో సహా భద్రత, పరిశుభ్రత ప్రోటోకాల్లను కఠినంగా పాటిస్తుంది. దీనివల్లే క్లోవ్ డెంటల్ లో నాణ్యమైన చికిత్సల జరుగుతున్నాయి.క్లోవ్ డెంటల్ ఉత్తమ దంత వైద్య కళాశాలల నుండి అత్యధిక సంఖ్యలో దంతవైద్యులను నియమించుకుంటుంది. క్లోవ్ డెంటల్ యొక్క నిబద్ధతకు మూల కారణమైన 'రోగి సంరక్షణ, నైతిక చికిత్సలపై దృష్టి కేంద్రీకరించడం' అనే సూత్రాన్ని నమ్మే వైద్యులకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుంది.క్లోవ్ డెంటల్ 12వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. ప్రజలందరి నోటి పరిశుభ్రతను ప్రోత్సహిస్తోంది. రాబోయే ఐదేళ్లలో 1000 క్లినిక్లకు విస్తరించాలనే సంకల్పం పెట్టుకుంది. అదే సమయంలో ప్రతినెలా 750 శిబిరాలను నిర్వహించి తద్వారా అందరికి అవగాహన కల్పించాలనే లక్ష్యం వైపు అత్యంత వేగంగా దూసుకెళ్తోంది.

**IN THE COURT OF THE HONBLE 1stJUNIOR CIVIL JUDGE,C.C.C AT: SECUNDERABAD**

OS.NO 48 OF 2021

BETWEEN:

M/s.State bank of India, S.M.E. Center, Administrative Office,1st Floor, Patny Circle , Secunderabad - 500003 ...Plaintiff Bank

And

M/s. Akhil Communications,
Rep.by Its Proprietor Akula Akhil, ...Defendant

NOTICE

To,
M/s. Akhil Communications,Rep.by Its Proprietor Akula Akhil, # H.No.6-1-133/B, BrookBond Colony , Padmarao Nagar, Secunderabad-500025.

Please take notice that, the plaintiff bank has filed above suit against you for recovery of money amounting to Rs.1,46,373/- and upon you above addressee avoiding the service of summons of the Hon'ble court, the Honorable 1stJunior Civil Judge has directed the plaintiff bank for substitute service in above O.S.No.48 of 2021 by paper publication.

Hence take notice you are hereby informed to appear before the Honorable court 1st Junior Civil Judge, Secunderabad in the above O.S.No. 48 of 2021 at 10.30 A.M. on 28-03-2023 in person or through your Counsel ,failing which the matter will be decided by the Honorable Court in your absence setting you Ex-parte in accordancewith Law.

By Order of the Court.
Sd/- **Satyavolu. Arun kumar**
Advocate.
# 218,2'nd Floor,Kubera Towers,
Narayanguda,Hyderabad - 500 029
(M) 9618038279,9246585485

**IN THE COURT OF THE HON'BLE THIRD SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT SECUNDERABAD**

S.O.P.NO. 11 OF 2022

Between

Boorugu Uma Maheshwar Rao & others ...Petitioners

And

Kotak Mahindra Bank Ltd & others. ...Respondents.

To
Kotak Mahindra Bank Ltd Reg.Office at 27, BKC, C27 G. Block, Bandra Kuria Complex Bandra (East) Mumbai- 400 051 (Respondent No.1)

Whereas the Petitioners above named filed the above O.P. to grant succession Certificate in respect of estate of Late Smt.Boorugu Renuka wife of Sri. Boorugu Umamaheshwar Rao, who died Intestate on 14-09-2005 suit against you and others. The case is posted to 31-03-2023 at 10-30 AM for your appearance either in person or through an advocate to reply.

Take notice that in default of your appearance on the said date, the case will be decided ex-parte in your absence.

By Order of the Court
**D.SUDARSHAN RAO**
COUNSEL FOR PLAINTIFF
PLOT NO.22, H.NO.3-16-360
AVANTHI COLONY BALAMRAI,
SECUNDERABAD.

సూర్య
www.suryaa.com

ఆదివారం
19 మార్చి 2023

# సినీ సంగీత కళాకారులకు అమోర్ ఆస్పత్రిలో లైఫ్‌టైం ప్రివిలేజ్ కార్డులు అందజేత

● రెండు రోజుల పాటు పలు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఉచిత వైద్యసేవలు ● లైఫ్‌టైం ప్రివిలేజ్ కార్డుతో జీవితాంతం పలు రకాల రాయితీలు ● మెడికల్ ప్లానెట్‌కు వచ్చినట్లుందన్న సంగీత దర్శకుడు కోటి ఆయన చేతుల మీదుగా ప్రివిలేజ్ కార్డు ఆవిష్కరణ



కూకట్ పల్లి, మేజర్ న్యూస్ : తెలుగు సినీ సంగీత రంగానికి అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు వస్తోందని, ఇలాంటి తరుణంలో ఈ రంగానికి చెందిన కళాకారులను గుర్తించి, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు అమోర్ ఆస్పత్రి యాజమాన్యం ముందుకురావడం, పలు రకాల సదుపాయాలు కల్పించడం ముదావహమని ప్రముఖ సంగీత దర్శకుడు కోటి అన్నారు. నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన అమోర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో తెలుగు సినీ సంగీత కళాకారుల యూనియన్ సభ్యులు సుమారు 580 మందికి గురు, శుక్రవారాల్లో రెండు రోజుల పాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో పలు సూపర్ స్పెషాలిటీ కన్సల్టేషన్లతో పాటు వారందరికీ పలు రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. వీటితో పాటు తెలుగు సినీ సంగీత కళాకారుల యూనియన్ సభ్యులందరికీ లైఫ్టైం ప్రివిలేజ్ కార్డు అందించారు. ఈ కార్డును సంగీత దర్శకుడు కోటి చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్డు ద్వారా యూనియన్ సభ్యులందరికీ పలు రకాల సదుపాయాలు కల్పించారు. వీటిలో, కన్సల్టేషన్లు ఉచితంగా చేస్తూ, ఇన్వేషంట్లుగా చేరాల్సి వస్తే అన్నిరకాల సేవల మీద జీవితాంతం 50% రాయితీ అందిస్తున్నారు. అంతేకాక.. నగరంలోని ఏ ప్రాంతం నుంచైనా ఉచితంగా అంబులెన్సు సేవలు కల్పిస్తారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు కోటి మాట్లాడుతూ, ఈరోజు నాకు ఒక మెడికల్ ప్లానెట్ కి వచ్చినట్లు అనిపించింది. ఇంత అత్యాధునిక సదుపాయాలు, టెక్నాలజీతో ఉన్న ఆస్పత్రికి రావడంఎంతో బాగుంది. అసలు లోపలకు ప్రవేశించగానే వ్యాధి తగ్గిపోయేంత బాగుంది. డాక్టర్ కిశోర్ బి. రెడ్డికి శతకోటి ధన్యవాదాలు. కూకట్ పల్లి లాంటి సెంటర్లో ఇంత అత్యాధునిక సదుపాయాలున్న ఆస్పత్రిలో ప్రత్యేకరాయితీలను మా సంగీత కళాకారులకు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉంది. వైద్యులందరికీ మా అందరి తరవున కృతజ్ఞతలు, ధన్యవాదాలు. చెన్నైలోని ఎంజీఆర్ ఆస్పత్రికి ఎవరు వెళ్లినా చికిత్స చేయించుకుని రావడమే తప్ప, మరణాల రేటు అన్నదే లేదు. అలాంటి వాతావరణం మళ్లీ అమోర్ ఆస్పత్రిలోనే చూస్తున్నాం అన్నారు. మరో ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ, అమోర్ ఆస్పత్రి సేవలను రాయితీ ధరలతో సినీ సంగీత కళాకారులకు అందిస్తున్న డాక్టర్ కిశోర్ బి రెడ్డికి ధన్యవాదాలు. సినీ సంగీత కళాకారులు, వాళ్ల కుటుంబాలకు ఇదెంతో సాయం అవుతుంది. ఏ సమస్య వచ్చినా చికిత్స చేయగల సమర్థులైన వైద్యులు, సదుపాయాలు అందుబాటులో ఉన్న ఈ ఆస్పత్రి సేవలను మావాళ్లు అందరూ వాడుకోవాలని కోరుకుంటున్నాను. ఎవరైనా ఇక్కడకు వస్తే, ఒక్కసారి ఇక్కడి వైద్యులు, సిబ్బంది, సదుపాయాలను చూస్తే మళ్లీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఇక్కడకే రావాలని అనిపిస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సీఎండీ, ప్రముఖ ఆర్థో ఆంకాలజీ సర్జన్ డాక్టర్ కిశోర్ బి.రెడ్డి మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న సంస్కృతి, కళలను కాపాడుతున్నవారు సినీ కళాకారులే. అందులోనూ తెలుగు జాతికి అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నత సినీ అవార్డైన ఆస్కార్ అవార్డును కూడా సినీ సంగీత కళాకారులే తీసుకొచ్చారు. అలాంటి వారిని కాపాడుకోవడం మా బాధ్యత. అందులో భాగంగానే తమ ఆరోగ్యాన్ని ఏమాత్రం లెక్క చేయకుండా కళామతల్లి సేవలోనే జీవితం గడువుతున్న సినీ సంగీత కళాకారుల కోసం అమోర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ రెండు రోజులు ఉచితంగా సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు నిర్వహించాం. వారికి భవిష్యత్తులో ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా కాపాడేందుకు వీలుగా యూనియన్ సభ్యులందరికీ లైఫ్టైం ప్రివిలేజి కార్డులు అందిస్తున్నాం. కళాకారులంతా ఈ సేవలను వినియోగించుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, కేఎం రాధాకృష్ణ, కళ్యాణ్ మాలిక్, తెలుగు సినీ సంగీత కళాకారుల యూనియన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, కార్యదర్శి కె.రామాచారి, ఉపాధ్యక్షుడు జైపాల్ రాజ్, కోశాధికారి రమణ, సంయుక్త కార్యదర్శి మాధవి పాల్గొన్నారు. వారితో పాటు అమోర్ ఆస్పత్రి వైస్ ప్రెసిడెంట్ పి.ఎన్. నాగేందర్ రావు, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జయశేఖర్, ఫెసిలిటీ డైరెక్టర్ డాక్టర్ సతీష్ పాల్గొన్నారు.

# ఘనంగా హమారా కిడ్స్ వార్షికోత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బండారి లేఅవుట్, రోడ్ నెంబర్ –3బీ కమ్యూనిటీ హాల్ నందు హమారా కిడ్స్ 5వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పిల్లలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుభవం కలిగిన ఉపాధ్యాయలతో మంచి విద్యను అందిస్తున్న హమారా కిడ్స్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు, ఆట పాటలతో క్రమశిక్షణతో ఉంటూ భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన హమారా కిడ్స్ స్కూల్ డైరెక్టర్ పదమజా అమర ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బండారి లేఅవుట్ బిఎల్ఎస్ఎస్ ప్రెసిడెంట్ నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, పేరెంట్స్, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు రక్షణలో ఎమ్మెల్యే విఫలం

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజలకు రక్షణ కల్పించడంలో ఎమ్మెల్యే వివేకానంద పూర్తిగా విఫలమయ్యారని, 2018 ఎన్నికల సమయంలో ప్రజల ఇండ్ల మధ్య ఉన్న రసాయన ఫ్యాక్టరీలను వేరే చోటకు తరలిస్తామని మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే వివేక్ ఇచ్చిన హామీ ఏమైందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రశ్నించారు. జీడిమెట్లలో ఇటీవల మూసివేసిన కోపల్లి ఫార్మా పరిశ్రమ ఆవరణలో గురువారం రాత్ర భారీ శబ్దాలతో పేలుళ్లు సంభవించడంతో, పక్కనే ఉన్న మోడీ బిల్డర్స్ అపార్ట్మెంట్ వాసులు ఏం జరుగుతుందో తెలియక భయభ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శనివారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మోడీ అపార్ట్మెంట్ వాసులతో మాట్లాడుతూ సంఘటన స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే సందర్శించిన తర్వాత కూడా మంటలు ఆర్పకపోవడం, సమస్య పరిష్కారం కాకపోవడం అత్యంత దారుణమని అన్నారు. అంతకుముందు సంబంధిత అధికారికి ఫోన్ చేసి తక్షణమే మంటలను ఆర్పేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇటువంటి పేలుళ్లు పునరావృతం కాకుండా కఠిన చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోడీ బిల్డర్ అపార్ట్మెంట్ వాసులు, స్థానిక బిజెపి నాయకులు కంది శ్రీరాములు, గుబ్బల లక్ష్మీనారాయణ, బొబ్బ ప్రసాద్, మల్లేష్ గౌడ్, భీమరాజు, విజయేందర్ రెడ్డి, రమేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుధా రవిని పరామర్శించిన బిజెపి నేతలు



కే. పి. హెచ్. బీ.కాలనీ, మేజర్ న్యూస్: టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ మీద విచారణ చేయాలని గన్ పార్క్ వద్ద బండి సంజయ్ కుమార్ గారి దీక్షలో పోలిసుల జులూం, బండి సంజయ్ కుమార్ గారి దీక్షకు మద్దతుగా నిలిచిన తెలంగాణ బిజెపి ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యురాలు దేశబత్తుల సుధారవి తీవ్ర గాయాలు, హుటాహుటిన ఆమెను నాంపల్లి కేర్ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటికి పరామర్శింసించిన కూకట్పల్లి ఇంచార్జి నారాయణపేట పాలక్ మాధవరం కాంతారావు గారు, 115డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్, మైనారిటీ మోర్చా షేక్ షాజహాన్, సీనియర్ నాయకులు వై. పద్మయ్య, వినోద్ కుమార్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కవి సమ్మేళనం

ముషీరాబాద్,మేజర్న్యూస్ : చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీలో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు శ్రీశోభకృత్‌నామ సంవత్సర ఉగాది కవిసమ్మేళనం నిర్వహిస్తుంది కామన్ డయాస్ సంస్థ . ఈమేరకు సంస్థ అధ్యక్షుడు తంగెళ్ళపల్లి కనకాచారి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ నగర గ్రంథాలయసంస్థ ఛైర్‌పర్సన్ కే. ప్రసన్నారామ్మూర్తి హాజరవుతారని తెలిపారు. 30మందికిపైగా కవులు పాల్గొంటారని, ఇటీవల నిర్వహించిన కవితల పోటీ విజేతలకు పురస్కారాలనుప్రదానం జరుగుతుంది. కవులకు సర్టిఫికేట్లు, సన్మానం ఉంటుందని తంగెళ్ళపల్లి తెలిపారు.

# కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ ర్యాలీని ప్రారంభించిన సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు తెలంగాణ రైతు సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహా ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ ఆ ర్యాలీకి అనుబంధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్ లేబర్ అడ్డా నుండి శనివారం మద్దూర్, కిసాన్ సంఘర్ష యాత్రను ప్రారంభించిన సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత ఎనిమిది ఎలుక దేశంలో అమలు చేస్తున్న కార్పొరేటర్ మతోన్మాద అనుకూల విధానాలను కార్మిక రైతు వ్యవసా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రజలకు చైతన్యం కల్పించేందుకు ఈ యాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఒకవైపు రైతు వ్యతిరేక విధానాల్లో మీస్తూ మరోవైపు కార్మిక చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని వారు అన్నారు. కార్మిక వాడలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఈఎస్ఐ పిఎఫ్ తదితర సౌకర్యాలను రోజురోజు తగ్గిస్తూ కార్మిక జీవితాలు మరింత దిగజారుతున్నాయని వారు తెలిపారు. ఈ యాత్ర ప్రధాన డిమాండ్ లైన కనీస వేతనం 26,000 పెంచాలని, రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ధరల పెరుగుదలను అరికట్టి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు ధరలను అందుబాటులో ఉంచాలని, పెట్రోల్ గ్యాస్ డీజిల్ పై ధరలను అదువు చేయాలని తదితర డిమాండ్లతో ఈ యాత్ర రంగారెడ్డి వ్యాప్తంగా జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకులు చంద్రమోహన్, రుద్రకుమార్ శేర్లింగంపల్లి నాయకులు శోభన్, కృష్ణ, సంతోష్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# చదువు విలువ తెలియని మాటలు..

## • ఏ మాట వినపడినా ఏ తప్పు జరిగినా ఆ నలుగురేనా.....

## • నాలుగు కోట్ల ప్రజలకు ఏం చేశారు... మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్

సిటీ క్రైమ్ మేజర్ న్యూస్ : ఆ నలుగురు వల్ల నాలుగు కోట్ల మంది ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు చేసింది ఒకటి చెప్పేది ఒకటి చదువు విలువ తెలియని వారు మాట్లాడినట్టు మంత్రి కేటీఆర్ మాట్లాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ సూర్య బీరుతో మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థుల జీవితాలు పరీక్షల పేద ఆధారపడి ఉన్నాయి గ్రూప్ వన్ ఆ తరువాత మరో నాలుగు పరీక్షలు వీటన్నిటికీ తెలంగాణ బిడ్డలు ఎంత కష్టపడి ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టి పరీక్షకు హాజరై ఎన్నో ఆశలు పెట్టుకుంటే చివరకు ఏమైంది పేపర్ లీక్ అనే ఐదు అక్షరాల పదాన్ని వాడి నాలుగు కోట్ల మంది ప్రజలు ప్రభుత్వం పెట్టుకున్న అమితమైన విశ్వాసాన్ని ప్రభుత్వం కోల్పోయిందని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఆ నలుగురు అనే మాట గత పది సంవత్సరాల నుంచి వినిపిస్తూనే ఉంది ఏ తప్పు జరిగిన ఏ ప్రమాదం జరిగినా ఎవ్వరు మోసపోయిన ఎవర్ని ఎవరు మోసం చేసిన వారిలో ఆ నలుగురు పేరు తప్పక వినిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు తగ్గిస్తామని ఊరు ఆ ప్రచారం చేసిన ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి కన్న కూతురే లిక్కర్ స్కామ్ లో ఇరుక్కుని అటు ఇటు బయటికి రాలేక ఇబ్బందులు పడుతుంది. తెలంగాణ మహిళ లోకానికి లిక్కర్ స్కాంకు అసలు సంబంధం ఏంటి మహిళా జాగృతి తెలంగాణ ఆడపడుచు అని పిలిపించుకున్న కవిత ఇప్పుడు లిక్కర్ స్కామ్ లో ఇరుక్కుని తెలంగాణ మహిళల పరువు తీసింది అని ఆయన అన్నారు మంత్రి కేటీఆర్ నాలుగు కోట్ల ప్రజలు మాకు అధికారం ఇచ్చారని మేము ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని మీడియా ముందు చెబుతూ మీడియా మిత్రులపై మీడియా సంస్థలపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సరైన పద్ధతేనా నాలుగు కోట్ల ప్రజలు ఐదు సంవత్సరాల పాటు టిఆర్ఎస్ ప్రభుత్వానికి అధికారమిస్తే మీడియాకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు అమితమైన అధికారాలు ఇచ్చారు వారికి ఇంతవరకే అధికారం ఉందని నువ్వు ఎలా చెప్పగలవు అని కేటీఆర్ ని ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టిన రోడ్లు వేసిన ఉద్యోగాల నియామకాలు చేపట్టిన ప్రజలకు అవసరమయ్యే ఎన్నో కార్యక్రమాలు చేయవలసి వచ్చిన వీటన్నిటిలోనూ ఆ నలుగురు వాటాలు పంచుకుంటారు తప్ప తెలంగాణ అని అభివృద్ధి పథంలో ముందుకు పోనివ్వరని ఆయన చెప్పుకొచ్చారు తెలంగాణ రాష్ట్రంలో ఆ నలుగురు నాలుగు కోట్ల ప్రజల జీవితాలతో ఆడుకుంటూ ప్రశ్నించిన బిజెపిని గాని మిత్రపక్షాలను గాని తొక్కిపడేసేందుకు పోలీసు వ్యవస్థను వాడుకుంటుందని ఆయన అన్నారు ఎప్పుడైనా సరే ఏ చట్టం అయితే మీరు ప్రయోగించి మిత్రపక్షాలను విద్యార్థి లోకాన్ని నిరుద్యోగులను ఇబ్బంది పెట్టారో అదే పోలీసు వ్యవస్థ రాబోయే రోజుల్లో ఆ నలుగురికి చుక్కలు చూపించ టానికి ఎంతో దూరంలో లేదని ఆయన ప్రభుత్వంపై నిప్పులు చేరి గారు జిల్లాలో పనిచేస్తున్న ఎమ్మెల్యేలు గానీ కలెక్టర్లు గాని ఇతర అధికారులు కానీ ఎవ్వరు కూడా ఆ నలుగురు మాటే వింటారు తప్ప ప్రజల గోడు వినిపించుకునే పరిస్థితిలో అధికారులు ఇటు ప్రభుత్వం లేదని ఆయన మండిపడ్డారు



# ఉపనయన మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కేపీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతి నగర్ శ్రీ కృష్ణ గార్డెన్స్ నందు బీఆర్ఎస్ నాయకులు ఆచంట రాము కుమారుని ఉపనయన మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉపనయన మహోత్సవానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథులుగా హాజరై, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డితో కలిసి చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు విజయలక్ష్మీ సుబ్బారావు, చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, గాజుల సుజాత, ఆగం రాజు ముదిరాజ్, రాఘవేంద్ర రావు, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీమ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, ఎన్ఎంసి బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి, బిసి సెల్ ప్రధానకార్యదర్శి దశరథ్, 14, 22 వ డివిజన్ల ప్రెసిడెంట్స్ బొబ్బా శ్రీనివాస్ రావు, శ్రీకర్ గుప్తా, మహిళా నాయకురాలు అర్పిత, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు నిరంతరం కృషిచేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే మాగంటకి

## -మధురానగర్ సంక్షేమ సమితి మహిళా నేతల కితాబు

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మహిళా సాధికారతకోసం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ నిరంతరం కృషి చేస్తున్నారని మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి మహిళా నేతలు కితాబునిచ్చారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో శనివారం వారు మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా నాయకురాళ్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మహిళల పట్ల ఎంతో గౌరవం కలిగి వారి అభ్యున్నతికోసం ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను మహిళలకు అందేలా కృషిచేయడంతోపాటు తాను స్వయంగా మహిళా సాధికారత, వారి స్వావలంబనకు ఎంతో పాటు పడుతున్నారని తెలిపారు. ప్రతి మహిళ సమాజంలో మరింత ఉన్నతంగా జీవించాలనేదే ఆయన ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మధురానగర్ సంక్షేమ సమితి మహిళా విభాగం కన్వీనర్ కె.సుగుణ, సభ్యులు పద్మావతి, హరిత, సుధా లలిత, సుగుణమ్మ, చంద్రావతి, నిర్మళ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి : సుంకర నరేష్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : నవసమాజ నిర్మాణం ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుందని, ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ కోరారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని పగిడి ప్రతాప్ రెడ్డి గార్డెన్స్ లో స్మార్ట్ స్కూల్ జూనియర్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్, బంజారాహిల్స్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ నర్సింహా రాజులు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ నాగేశ్వర రావు, ఉపాధ్యాయులతో పాటుగా స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి రావు, స్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాలు



దుండిగల్ మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి వచ్చే నెల 25వ తేదీ వరకు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించనుంది. శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనాల జిల్లా ఇంచార్జ్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాల నిర్వాహనపై టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంబిపూర్ రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, కేపీ వివేకానంద, జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, పార్టీ ఇంచార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు. మొట్టమొదటి సమావేశం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లాలోని కార్పొరేషన్ మున్సిపాలిటీలు డివిజన్లు మండలాల వారిగా ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించనున్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం అయ్యేలా చూడాలని సమావేశంలో చర్చించారు.

# తక్కువ ధరలకే ఆరోగ్య పరీక్షలు చేయాలి

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని తక్కువధరలకే ఆరోగ్య పరీక్షలు చేయాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులను కోరారు. శానివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫెటల్ వింగ్స్ డయాగ్నోస్టిక్ సెంటర్ ను ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారికి ప్రత్యేకమైన పండుగ ఉగాది: శ్రీ త్రిదండి రామానుజ అహోబిలం జీయర్ స్వామి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : ఉగాది పండగ, తెలుగు వారికి ఒక ప్రత్యేకమైన పండగ అని, తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజ అహోబిల జీయర్ స్వామి అన్నారు. శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన శోభకృత్ నామ సంవత్సర తెలుగు నూతన క్యాలండర్ ను శనివారం ముచ్చింతల్ లోని జీవ ఆశ్రమంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజ అహోబిల జీయర్ స్వామి వారి కర కమలములు చేత ఆవిష్కరించారు. శ్రీరంగం ఫౌండేషన్ వారి శోభకృత్ నామ సంవత్సర రాశి ఫలాలతో కూడిన తెలుగు నూతన క్యాలండర్ ను రూపొందించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజ అహోబిల జీయర్ స్వామి మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ శోభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలందరూ శోభకృత్ నామ సంవత్సరంలో సుఖః సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం, కో-చైర్మన్ శ్రీమతి ఇందుమతి శ్రీరంగం, శ్రీరంగం సుమేద్, శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కింగ్స్ షావర్మ హలీం సెంటర్‌ను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆల్విన్ కాలనీ ఫేస్ 1 బస్ స్టాప్ వద్ద మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు చేతుల మీదుగా కింగ్స్ షావర్మ హలీమ్ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, జావేద్ ఆలి అహ్మద్ ఏర్పాటు చేసిన, కింగ్స్ షావర్మా మటన్ చికెన్ హలీమ్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మాధవరం రంగారావు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రారంభమయ్యే ఉపవాస దీక్షలు చేసే ముస్లిం సోదరులతో పాటుగా, ప్రతి ఒక్కరూ హలీమ్ ఎంతో ఇష్టపడతారు అన్నారు. కాబట్టి వినియోగదారులకు మంచి నాణ్యమైన హలీమ్ అందించి ,వినియోగదారుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కింగ్స్ శావర్మ యాజమాన్యం మాధవరం రంగారావు కు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, రామ్ చందర్, ఆల్విన్ కాలనీ డివిజన్ దీన్ దయాళ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కార్యదర్శి సంపత్ రెడ్డి,నర్సింగ్ రావు, ఆల్విన్ హౌసింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం

## టీడీపి హాయంలోనే ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి- జీవీజి.నాయుడు



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్.. తెలుగుదేశం పాలనలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని టీడీపి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ జీవీజి. నాయుడు పేర్కొన్నారు. ' ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా నాయుడు ఆద్వర్యంలో టీడీపి నాయకులు ఎర్రగడ్డ రైతు బజార్ నుండి జనప్రియ అపార్ట్‌మెంట్స్ వరకు శనివారం పాదయాత్ర నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలను ప్రతీ వక్కరికి అందజేసి మీరు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి టీడీపి ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోస ఇచ్చారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడానికి తమతో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధి పరిశీలకుడు సామ బూపాల్ రెడ్డి, తెలుగు మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సూర్యదేవర లత, నియోజకవర్గాల అధ్యక్ష్యులు, ప్రధాన కార్యదర్శులు, డివిజన్ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జక్కిడి రాంరెడ్డి కాలనీకి కొత్త కమిటి ఎన్నిక

## కాలనీ పేరు మార్పులు కాదు, కాలనీ అభివృద్ధికి కృషి చేద్దాం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలో గత పదహారు సంవత్సరాల క్రితం ఏర్పాటు అయిన జక్కిడి రాంరెడ్డి కాలనీ నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొత్త కమిటి సభ్యులు మాట్లాడుతూ గత 16 సంవత్సరాల క్రితం ఏర్పాటు అయిన కాలనీలో భూ సమస్య ఉండగా కోర్టులో కొట్లాడి కేసు కొట్టి వేయించామని, కాలనీ అభివృద్ధి కోసం, మౌళిక సదుపాయల కల్పనకోసం కృషి చేస్తుండగా కాలనీకి చెందిన కొంత మంది సేవ్ కాలనీ పార్క్ అంటు కొత్త తెర లేపి కాలనీకి కొత్త పేరు పెట్టాలని చూస్తున్నారని ఇది ఎంత మాత్రం తగదన్నారు. కాలనీ కమిటి సభ్యులు కాలనీలో మౌళిక సదుపాయల కల్పన కోసం ముందుకు సాగాలి కాని కాలనీ పేరు మార్పుకు కాలనీ వాసులను మభ్య పెట్టడం తగదని కాలనీ నూతన వర్కింగ్ ప్రసిడెంట్ జక్కిడి సంజీవరెడ్డి, ప్రసిడెంట్ కపిల్ కుమార్ అగర్వాల్, ఉపాధ్యక్షులు నాగేందర్ పరుపులేటి, కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ బొమ్మరాజు మహేష్ లు తెలిపారు.

# టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ని సస్పెండ్ చేయాలి

## కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జ్ మల్‌రెడ్డి రాంరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃటిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ ఘటనపై టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మల్‌రెడ్డి రాంరెడ్డి డిమాండ్ చేశారు. . టిఎస్‌పిఎస్‌సి పేపర్‌తో పాటు మరో మూడు పేపర్లు పూర్తిగా ప్రభుత్వ ఆసమర్ధతేనని, దీనికి నైతిక బాధ్యత వహిస్తు ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలన్నారు. లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఆయన మండి పడ్డారు. శనివారం జరిగిన సమావేశంలో మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలో ఒక యువకుడు ఆత్మహత్య చేసుకుంటె ఆ విషయంపై కేటీఆర్ ఎందుకు మాట్లాడడం లేదో తెలపాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలపై సిబిఐ ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేశారు. విద్యార్ధులు, నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని మల్‌రెడ్డి రాంరెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని పేద, మద్య తరగతి ప్రజల కోసం అండగా నిలబడుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో కుట్ల నర్సింహ్మాయాదవ్ శ్రీపాల్, లింగాల కిషోర్‌గౌడ్, మంజులత, బండ సురేందర్, జైపాల్, భాను, గోపి,నారాయణ, అరుణ్, మతంగా యాదగిరి, తోకపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ కోసం అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు గెలుచుకున్న కె ఎల్ డీమ్డ్ టు బీ యూనివర్శిటీ



జూబ్లీహిల్స్,(మేజర్ న్యూస్): కెఎల్ డీమ్డ్ టు బీ యూనివర్శిటీ కి బెస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌గా అడ్వాన్స్ వాటర్ డైజెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ గుర్తించింది. 202223 సంవత్సరానికి గానూ ఈ గుర్తింపు లభించింది. యునెస్కో మరియు భారత ప్రభుత్వ జల్ శక్తి, పర్యావరణ మంత్రిత్వ శాఖలు మద్దతు అందించాయి. ఈ యూనివర్శిటీకి ఈ అవార్డును అసాధారణ నీటి నిర్వహణ వ్యూహాలు, పరిరక్షణ ప్రమాణాలను అనుసరించడం కోసం అందించారు. దీని కార్యకలాపాలు, ఆవిష్కరణలు, అసోసియేటెడ్ కార్యకలాపాలతో ఈ యూనివర్శిటీ నీటి సురక్షిత ప్రపంచాన్ని సృఎష్టించడంలో సహాయపడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జల్ శక్తి మంత్రిత్వ శాఖా మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ హాజరుకాగా బ్రహ్మకుమారీస్ స్పిరిట్యువల్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా నుంచి లైఫ్ కోచ్ సిస్టర్ శివానీ ఈ సత్కార వేడుకలో పాల్గొని అవార్డును కె ఎల్ డీమ్డ్ టు బీ యూనివర్శిటీ పీ అండ్ డీ , డీన్ డాక్టర్ వి రాజేష్‌కు అందజేశారు. పర్యావరణ ప్రభావం, నీటి వినియోగ సామర్ధ్యం, ప్రతి రూపణ సౌలభ్యం, వ్యవస్థ యొక్క ప్రయోజనాలు, సంస్థ యొక్క నీటి నిర్వహణ పద్ధతుల యొక్క స్థిరత్వం వంటివి ఈ అవార్డు కోసం పరిశీలించబడిన ప్రాథమిక లక్షణాలు. దీనియొక్క వాటర్ మేనేజ్‌మెంట్ పాలసీ మరియు 4ఆర్ ఫిలాసఫీ అయిన రెడ్యూస్, రీచార్జ్, రీసైకిల్, రీయూజ్‌తో కెఎల్ డీమ్డ్ టు బీ యూనివర్శిటీ పైన పేర్కొనబడిన విభాగాలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. ఇనిస్టిట్యూషన్ విభాగంలో ఉన్న ఒకే ఒక్క అవార్డు ఇది. దీనిని యూనివర్శిటీకి అందించారు. మొత్తంమ్మీద 23కు పైగా అవార్డులను ప్రకటించగా వాటిలో ప్రభుత్వ సంస్థలు కూడా అవార్డులను వివిధ విభాగాలలో అందుకున్నాయి. అత్యధిక అవార్డులు (11కు పైగా) అవార్డులను పలువురు ఐఏఎస్ డైరెక్టర్లు, ప్రభుత్వ సెక్రటరీలు అందుకున్నారు.

# గాయపడిన బిజెపి నాయకురాలిని పరామర్శించిన నేతలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :టి ఎస్ పి ఎస్ సి పరీక్ష పేపర్ లీకేజీ పై విచారణ చేపట్టాలని గన్ పార్క్ వద్ద బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపట్టిన దీక్షలో పోలిసుల దాడిలో గాయపడిన తెలంగాణ బిజెపి ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యురాలు దేశబత్తుల సుధారవి ని కూకట్‌పల్లి బిజెపి ఇంచార్జ్, నారాయణపేట జిల్లా పాలక్ మాధవరం కాంతారావు, బిజెపి మైనారిటీ మోర్చా నాయకులు షేక్ షాజహాన్ లు ఆమె నివాసంలో కలిసి పరమర్శించారు. ఈ సందర్భంగా మాధవరం కాంతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని విమర్శించారు. పరామర్శింసించిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు పద్మయ్య, వినోద్ కుమార్, శేఖర్ డివిజన్ అధ్యక్షుడు గంధం రాజు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్‌కుమార్‌గౌడ్, ఎస్సీ మోర్చా నాయకులు దేవసహాయం తదితరులు పాల్గొన్నారు.

# నఫీస్ చిత్రకళకు దుబాయి ఫిదా..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః దుబాయ్ వరల్డ్ ట్రేడ్‌సెంటర్‌లో నగరానికి చెందిన నఫీస్(దివ్యాంగ కళాకారిణి,మల్కాజ్‌గిరి) చిత్రకళాప్రదర్శన ఆద్యంతం సందడిగా సాగింది. వేలాదిమంది ఆర్ట్ లవర్స్ చిత్రకళను సందర్శించి ఫిదా అయ్యారు.జర్నలిస్టు సమాజసేవకుడు ఖాజా అఫ్రిది నఫీస్‌కు దుబాయ్‌లో చిత్రకళాప్రదర్శనకు అవకాశం కల్పించారు. ఇదొక సాహసం. 4గోడల మధ ఉన్న చిత్రాలను విశ్వవేదికపై ఖండాంతర ఆర్ట్‌లవర్స్ వీక్షిస్తూ అభినందించడం పట్ల చిత్రకారిణి నఫీస్ అబ్బురపడ్డారు. కండర క్షీణత వ్యాధితో బాధపడ్తూకూడా తన సృజనతో గొప్పచిత్రాలను వేసిన నఫీస్‌ను దుబాయ్‌లో కళాప్రియులు అభినందనల వర్షం కురింపాచారు.తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈ సాహసం చేసేందుకు అవకాశం ఏర్పడిందని ఖాజా పేర్కొన్నారు. 2018లో ఈ స్రాగిన ఈ ప్రస్థానం మల్కాజ్‌గిరి టు రవీంద్రభారతి ,రవీంద్రభారతి టు ఢిల్లీ, ఇప్పుడు ఢిల్లీ టు దుబాయ్...ఇది గొప్ప సృజనప్రయాణం.

### ఉచిత ఆర్థోపెడిక్ ఆపరేషన్ క్యాంపు విజయవంతం : మల్లు ఆరుణ్

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః మోకాలు లిగమెంట్ ఆపరేషన్ విజయవంతం అయ్యింది..ఐఎంఎ, లయన్స్‌క్లబ్ సహకారంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్థానిక భీమిడి రమేశ్‌రెడ్డి ఆర్థోపెడిక్ ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన ఆర్థోపెడిక్ మోకాలులిగమెంట్ ఉచిత ఆపరేషన్‌కాంప్యు వివరాలను మల్లుఅరుణ్ బాగ్‌లింగంపల్లి ప్రజావైద్యశాలలో తెలిపారు.క్యాంపులో ఐఎంఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్‌పుల్లారావు హాజరయ్యారు.పేదల కోసం మరిన్ని ఉచిత ఆపరేషన్లు చేయనున్నట్లు నగరానికి చెందిన డాక్టర్ మల్లు అరుణ్‌పేర్కొన్నారు. బచ్చలకూర సిద్ధిక్, రమేశ్‌రెడ్డికి వైద్యసహకారం అందించారు. ఈ సందర్భంగా మల్లు స్వరాజ్యం తెలంగా సాయుధ పోరాటయోధురాలుచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఉచిత ఆర్థోపెడిక్ ఆపరేషన్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు అన్నారు.ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు, ప్రముఖ యువ డాక్టర్ మల్లుఅరుణ్ ఈ క్యాంపులో ప్రత్యేకవైద్యసేవలను అందించారు. ట్రస్టు ద్వారా నిరుద్యోగుయువతకు ఇస్తున్న కోచింగ్ మంచి ఫలితాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. వైద్యులు సామాజికసేవాభావంతో ఉన్నప్పుడు పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందన్నారు.బాగ్‌లింగంపల్లిలో సూర్యాపేట ఉచిత క్యాంపు విశేషాలను ఆయన వివరించారు. తెలంగాణ వ్యాప్తంగా ఆర్థోపెడిక్ వైద్యంపై క్యాంపులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. డా.శ్రీనివాస్‌రెడ్డి, డా.రమేశ్చంద్ర,ఎం.సైదులుభీమిడి రమేశ్‌రెడ్డిలు క్యాంపులో పాల్గొన్నారని మల్లు అరుణ్ తెలిపారు.



హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ ఆద్వర్యం లో హైదరాబాద్‌లో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా లో బీజేపీ జిల్లా అధ్యక్షులు డా.ఎన్.గౌతమ్ రావు, నగర కార్యదర్శి ప్రేమకుమార్ , జూబ్లీ హిల్స్ అసెంబ్లీ కన్వీనర్ గంగరాజు , రాష్ట్ర నాయకుడు తాత రవి, గణేష్, సంగీత, స్వప్న, కృాష్ణ వేణి, సునీత, రాధిక తదితరులు పాల్గొనగా అనంతరం అందర్నీ నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. మేజర్ న్యూస్/జూబ్లీహిల్స్

# 25వ రోజు హుషారుగా కొనసాగుతున్న ప్రగతి యాత్ర





కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : ప్రగతి యాత్ర ద్వారా ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పార్టీ కార్యకర్తలు నాయకుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ 25వ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా 20వ డివిజన్ లోని కేజీఎం కాకతీయ నగర్, ఎస్వీఎస్ ఆభరణ కాలనీలలో స్థానిక డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్, కార్పొరేటర్ బాలాజీ నాయక్ లతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ పాదయాత్రలో భాగంగా ముంపు సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం కోసం కోటి రూపాయల వ్యయంతో పూర్తి చేసిన ఎస్.ఎన్.డి.పి నాలా పనులు, 27 లక్షలతో పూర్తి చేసిన భూగర్భడ్రైనేజీ పనులను పరిశీలించారు. అనంతరం భూగర్భడ్రైనేజీ పూర్తి కావడంతో సీసీ రోడ్ల ఏర్పాటుకు కృషి చేయాలని కాలనీ వాసులు ఎమ్మెల్యేని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ 57 లక్షలు మంజూరు చేసి త్వరలోనే రోడ్ల పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ఎటువంటి సమస్యలనైనా అధిగమించేందుకు కృషి చేస్తామన్నారు. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి పనులకు నిధుల కొరత ఏమాత్రం లేదన్నారు. రాబోయే రోజుల్లో కాలనీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను మోడల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. చివరగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాడీలో పూర్తిగా మహిళలే ఉండడంతో ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ ఫ్లోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు ఆగం రాజు, చిట్ల దివాకర్, విజయ లక్ష్మి వెంకట సుబ్బారావు, సుజాత, కోఆప్షన్ మెంబర్ సయ్యద్ సలీం, ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, చంద్రగిరి సతీష్, 20వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రాణి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఛాయా, ప్రధాన కార్యదర్శి ప్రదిమ, నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి గెలుపు హర్షణీయం

● భవిష్యత్తు బిజెపి గెలుపుకు మార్గం ● ఉద్యోగుల్లో వ్యతిరేకత మొదలైంది ● బిజెపిని గెలిపించినందుకు అధ్యాపకులకు కృతజ్ఞతలు ● మేడ్చల్ బిజెపి అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఉమ్మడి మహబూబ్నగర్ ఉమ్మడి రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏవిఎన్ రెడ్డిని గెలిపించడం హర్షణీయమని మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఉపాధ్యాయులు సరైన తీర్పు చెప్పి భారతీయ జనతా పార్టీని గెలిపించడం వారి మేధస్సుకు నిదర్శనం అన్నారు. సమాజ దిశా నిర్దేశానికి తల్లిదండ్రుల తర్వాత విద్యాబుద్ధులు నేర్పే అధ్యాపకులే తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సరైన విధంగా గుణపాఠం చెప్పారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అహంకార, నియంతృత్వ విధానాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు నిండగట్టడంలో తెలంగాణ బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ తలపెట్టిన ప్రజా సంగ్రామ యాత్ర అని విజయవంతం కావడం తాజా నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి అధ్యాపక వర్గం దిశా నిర్దేశం చేయడం అభినందనీయమన్నారు. ఏవిఎన్ రెడ్డిని గెలిపించినందుకు అధ్యాపక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇద్దరు సైబర్ క్రైం నేరగాళ్ళను అరెస్ట్ చేసిన చందానగర్ పోలీసులు

## 15 సెల్ ఫోన్లు,3 ల్యాప్ టాప్‌లు స్వాధీనం



చందానగర్, మేజర్ న్యూస్ : యాప్ లతో ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరు అంతరాష్ట్ర సైబర్ నేరగాళ్లని సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. మరొకరు పరారీలో ఉన్నారు. వారి వద్ద నుంచి 3 ల్యాప్టాప్లు, బైక్, 15 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలను ఏసీపీ నర్సింహారావు తో కలిసి మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి చందానగర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. వేముల నాగ ప్రేమ్ ( 21), బానావత్ కుమార్ (20), జుపెయిర్(23) అలియాస్ రాహుల్ కలిసి మేటర్ మైండ్ కస్టమర్ కేర్ ఆపరేటర్ల పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. ఫోన్లలో వివిధ యాప్ల అంటే క్విక్ సపోర్ట్, ఏదైనా డెస్క్, సర్వర్ మంకీ, క్విక్ షేర్ తదితర యాప్లను ఇన్స్టాల్ చేయడం ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలను మోసగించారు.వీరంతా ఇప్పటి వరకు ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో సుమారు 41 సైబర్ నేరాలకు పాల్పడినట్లు గుర్తించారు. ఈ సైబర్ నేరాలు ఆయా పద్ధతుల్లో చేసినట్లు గుర్తించారు. కొల్లగొట్టిన డెబిట్, క్రెడిట్ కార్డుల వివరాలతో ల్యాప్టాప్లు, సెల్ ఫోన్లు మొదలైనవాటిని కొనుగోలు చేసేవారు. ఈ క్రమంలో చందానగర్ కు చెందిన సులోచానాదేవి అనే మహిళ గత నెల ఫిబ్రవరి 9 న చందానగర్లో కొత్త బీఎస్ఎన్ఎల్ సిమ్ కార్డు కొనుగోలు చేయగా కే వై సీ డౌన్లోడ్ పేరుతో రూ.1,39,900 కొల్లగొట్టారు. దీంతో 23న ఆమె సైబర్ క్రైమ్ ఎన్ సీ ఆర్ పీ పోర్టల్లో ఫిర్యాదు చేసింది. దీంతో విచారణ చేపట్టిన సీసీఎస్ పోలీసులు కేసును ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకొన్నారు. వీరు ముగ్గురు కలిసి దేశవ్యాప్తంగా 1800 సైబర్ నేరాలు చేశారని, కేవలం తెలంగాణ లో 41 సైబర్ నేరాలు ఉన్నట్లు గుర్తించారు. వాటి విలువ సుమారు రూ.22 లక్షలు ఉన్నట్లు, ఇందులో సుమారు రూ.10 లక్షలను రికవరీ చేసినట్లు డీసీపీ శిల్పవల్లి వెల్లడించారు.



# విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

● టీఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు
● జీటీఎస్ కాలనీలో రాష్ట్ర విద్యుత్ కార్మికుల 1535 యూనియన్ కార్యాలయం ప్రారంభం



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగుల సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని టీఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు పేర్కొన్నారు. టీఎస్ పవర్ ఎంప్లాయీస్ 1535 యూనియన్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యూనియన్ సిల్వర్ జూబ్లీ వేడుకలను వెంగళరావునగర్ డివిజన్‌లోని జీటీఎస్ కాలనీలో ఉద్యోగులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీటీఎస్ కాలనీలో కొత్తగా నిర్మించిన యూనియన్ భవనాన్ని సీఎండీ ప్రభాకర్‌రావు, టీఎస్ ఎస్పీడీసీఎల్ సీఎండీ జి.రఘుమారెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభాకర్‌రావు మాట్లాడుతూ సంస్థ ఉద్యోగులకు పీఆర్‌సీతోపాటు ఈపీఎఫ్ టు జీపీఎఫ్, ఆర్టిజన్‌ల కన్వర్షన్ తదితర సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు దృష్టికి తీసుకువెళ్లామని, త్వరలోనే ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. టీఎస్ ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేసే ఉద్యోగులు నిబద్ధతతో పనిచేసి సంస్థకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఎల్లవేళలా విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. అనంతరం యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ మెడల్స్, మెమొంటోలను టీఎస్ టీఎస్ జెన్‌కో మాజీ డైరెక్టర్ జి.వామనరావు అందజేశారు. కార్యక్రమంలో టీఎస్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ 1535 సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఎం.ఎ.వజీర్, కార్యదర్శి డి.రాధాకృష్ణ, జెన్‌కో అధ్యక్షులు పి.రాము, కార్యదర్శి జి.కుమారస్వామి, ట్రాన్స్‌కో అధ్యక్షులు బి.నగేశ్, కార్యదర్శి కె.రవి, ఎన్‌పీడీసీఎల్ అధ్యక్షులు మూర్తి, కార్యదర్శి శ్రీనివాస్, ఎస్పీ డీసీఎల్ అధ్యక్షులు ఎస్‌కే.కౌసర్‌పాషా, కార్యదర్శి కే.సురేందర్, డిప్లొమా అసోసియేషన్ నాయకులు సతీష్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.శంకర్‌మణి, టి.విజయ్‌కుమార్, ఎం.శ్రీధర్, ఎం.డి.గౌసుద్దీన్, అంబాల శ్రీనివాస్, ఎం.డి.అఫ్జల్, అబ్దుల్ తఖీ, ఎస్.లవకుమార్, వి.ధనయ్య, ఎస్.కె.మస్తాన్ రజా, రాష్ట్ర రీజినల్ నాయకులు, సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
దిల్‌సుఖ్‌నగర్, సనత్‌నగర్,
ఉప్పల్, మలక్‌పేట, ఖైరతాబాద్
డివిజన్‌లలో విలేకరులు కావలెను
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు సైక్లింగ్ : ఎమ్మెల్యే








దుండిగల్ మేజర్ న్యూస్ : సైక్లింగ్ మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు సహాయ పడుతుందని, మానవ మనుగడలో ఆరోగ్య రక్షణకు పాటించే వాటిలో సైక్లింగ్ ద్వారా అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద పేర్కొన్నారు. శనివారం యూత్ అఫైర్స్, స్పోర్ట్స్ మంత్రిత్వ శాఖ చేపట్టిన ఖేలో ఇండియా స్కీమ్ లో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సహకారంతో సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దుండిగల్ ఎంఎల్ఆర్ఐటీ వద్ద 18, 19వ తేదీలలో నిర్వహిస్తున్న ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ సౌత్ జోన్ ఛాంపియన్షిప్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎంఎల్ఆర్ఐటీ అధినేత డాక్టర్ మర్రి లక్ష్మణ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. 16-18 ఏళ్లకు పైగా వయస్సు గల యువతులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సైక్లింగ్ క్రీడలలో యువతులు, మహిళలను ప్రోత్సహించే ఉద్దేశంతో చేపట్టిన ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ ఛాంపియన్ షిప్ ను తన చేతుల మీదుగా ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ సౌత్ జోన్ డా.మాక్స్వెల్ ట్రెవర్, అడిషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.కె.పాషా, కౌన్సిలర్ జక్కుల కృష్ణా యాదవ్, దుండిగల్ రైడర్స్ భీమ్ సింగ్, ప్రవీణ్ గడిల, జగన్ నాయక్, హాజి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బిజినెస్ ఇంక్యుబేటర్ల స్థాపన నిర్వాహణ కార్యక్రమం



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 18): సీబీఐటీలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఈ నెల 14 నుంచి శనివారం బిజినెస్ ఇంక్యుబేటర్ల స్థాపన, నిర్వాహణపై ఒక వారం రోజుల పాటు అధ్యాపకులకు విజ్ఞాన అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమలు, సంస్థల నుంచి పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని నిఐ - ఎంఎస్ఎంఈకి చెందిన సూర్య ప్రకాష్‌గౌడ్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంఎస్ఎంఈ కార్యక్రమాలు, ప్రోత్సాహాల గురించి చెప్పారు. సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.రవీందర్‌రెడ్డి వ్యాపార ఇంక్యుబేషన్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.ప్రభాకర్‌రెడ్డి కళాశాలలో జరుగుతున్న వివిధ ఇంక్యుబేషన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు వ్యాపార ఇంక్యుబేటర్‌లను స్థాపించడానికి అవసరమైన నైపుణ్యాలు, పరిజ్ఞానాన్నినేర్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బీవీఎస్ రావు, సంధ్య, జీఎన్ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# వడగండ్ల వానకు నష్టపోయిన బాధితులను వెంటనే ఆదుకోవాలి

## సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఓరుగంటి యాదయ్య గౌడ్ మండల కార్యదర్శి మస్కు సంజీవ



యాచారం మేజర్ న్యూస్ (మార్చి 18)అకాల వర్షం కారణంగా వడగండ్ల వాహనకు నష్టపోయిన బాధితులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఓరుగంటి యాదయ్య గౌడ్ సిపిఐ మండల కార్యదర్శి మస్కు సంజీవ డిమాండ్ చేశారు. శనివారం యాచారం మండల పరిధిలో మంతన్ గౌరెల్లి గ్రామంలో సిపిఐ బృందం పర్యటించారు. వారు మాట్లాడుతూ రైతుల పొలాలను పరిశీలించారు. వర్షానికి నష్టపోయిన ఇండ్లను పరిశీలించారు. ఇండ్లు పైకప్పు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వం వెంటనే గృ ఎహ లక్ష్మి పథకం కింద డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టం చేసి పంట చేతికొచ్చేసరికి వడగండ్లు రావడంతో భారీగా పంట నష్టపోయినట్లు రైతులను పరామర్శించారు. రైతులకు రైతుబంధు ముఖ్యమే కాదు నష్టపోయిన పంటను చూసి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోచమోని నీలమ్మ. పూల యాదయ్య గాలయ్య వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

## పిటిఎమ్ మీటింగ్‌ను పరిశీలించిన డీఈఓ



కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 18) : విద్యార్థుల చదువుకు ప్రతి తల్లిదండ్రులు శ్రద్ధ వహహించాలని రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశింద్రరావు అన్నారు. ప్రతి నెల 3వ శనివారం నిర్వహిస్తున్న పెరెంట్ టిచర్ మీటింగ్‌కు హజరై మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తారని, ప్రతి విద్యార్థి అన్ని రంగాలలో రాణించెందుకు కృషి చేయాలని అన్నారు. తమ విద్యార్థులు చదువుతున్న సమయాలలో తల్లిదద్రుల ప్రోత్సహకం ఎంతో అవ సరమని ఆయన సూచించారు.' నేటి బాలలే రేపటి పౌరులు' అనే సూక్తిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఆంజనేయులు, ఎంఈఓ కిష్టారెడ్డి, పాఠశాల చైర్మన్ ప్రమీల రాణి, ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీతారామ లక్ష్మణ సహిత విగ్రహ ప్రతిష్ఠ



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి18): మహేశ్వరం మండల కేంద్రంలో శ్రీ సీతారామ లక్ష్మణ అంజనేయ స్వామి సహిత విగ్రహ ప్రతిష్టాలో భాగంగా శనివారం రెండువ రోజున అవాహిత పూజ, సుదర్శన హవాహనం, సుందరకాండ, హవానం.మహాస్నాపనం,దాన్యశయ్య,ఫలపుష్ప అధివాసము, అదివాహన హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోదిని శంకరప్ప, శివకుమార్, శివమూర్తి, శివ ప్రసాద్,వైస్ ఎంపీపీ సునితాఆంధ్యానాయక్, ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్,శివగంగా ఆలయ కమిటీ ఛైర్మన్ సుధీర్‌గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆనందం, పి బాలయ్య, కె ప్రభాకర్, కర్నాటి మనోహర్,కూనా యాదయ్య, పూర్ణచంద్ర రెడ్డి, అల్లే కుమార్,అశోక్,మల్లేష్, కృష్ణ, శ్రీను, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీవో11 విడుదలపై ముఖ్యమంత్రికి పాలాభిషేకం



కేశంపేట్ మేజర్ న్యూస్ మార్చి 18) : కేశంపేట మండలం మహిళా సమాఖ్య కార్యాలయం లో సెర్ప్ సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పే స్కేల్ వర్తింప చేస్తూ జీవో 11విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కేశంపేట మండల డిఆర్డిఏ ఏపీఎం భగవంతు సీసీలు యాదయ్య నరసింహ రామచంద్రయ్య మల్లేష్ తిరుపతమ్మ అకౌంటెంట్ కవిత భూతల్లి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వైస్ చైర్మన్ చంద్రకళ చంద్రయ్య పాల్గొన్నారు .

# హెల్మెట్ ధరించండి ప్రమాదాలలో ప్రాణాలను కాపాడుకుందాం



కేశంపేట్ మేనేజర్ న్యూస్( మార్చి 18) : మోటార్ సైకిల్ ప్రయాణాలలో ప్రతి ఒక్కరు హెల్మెట్, ఫోర్ వీల్ ప్రయాణాలలో సీట్ బెల్ట్ ధరించి నిండు ప్రాణాలను నిలువుకోవాలని ఎస్సై ధనుంజయ ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాలపై ఆయన ప్రయాణికులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరిస్తే ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను నిలబెట్టుకోవచ్చని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించి ప్రయాణాలు చేపట్టాలని ప్రజలకు సూచించారు. ఫోర్ వీల్ ప్రయాణాలలో సీటు బెల్టు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచనలు ఇచ్చారు. అదేవిధంగా సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాండు, భీమ్ రాజ్, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.